గాంధీ అలుమ్నీ అధ్యక్షునిగా డాక్టర్ లింగమూర్తి



గాంధీఆస్పత్రి : సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీ అలుమ్నీ అసోషియేషన్ అధ్యక్షునిగా డాక్టర్ జీఆర్ లింగమూర్తి రెండవమారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గాంధీ మెడికల్ కాలేజీ 70వ వార్షికోత్సవం సందర్భంగా అలుమ్నీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సెక్రటరీ డాక్టర్ రత్నం ప్రకటించారు. గాంధీ అలుమ్నీ అసోషియేషన్ చైర్మన్‌గా డాక్టర్ జీఆర్ లింగమూర్తి, సెక్రటరీ ఏవీ రత్నం, వైస్‌చైర్మన్లు నందకుమార్ రెడ్డి, గోపికృష్ణ, జాయింట్ సెక్రటరీలు జయంతిరెడ్డి, విజయారావు, ట్రెజరర్‌గా అభిలాష్‌లు ఎన్నికయ్యారు. రెండేళ్ల పాటు కమిటీ కొనసాగుతుందని, గాంధీ అలుమ్నీ అసోషియేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టామని, వైద్యవిద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించామని, తెలంగాణ వైద్యరంగం అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని నూతన కమిటీ ప్రతినిధులు తెలిపారు.

సత్కారం



పద్మారావునగర్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌ను నగర మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, మాజీ కార్పొరేటర్ రజినీదేవి మర్యాద పూర్వకంగా కలిశారు. టీపీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన మహేష్‌కుమార్ గౌడ్‌ను ఘనంగా సత్కరించారు.

హరీష్‌రావుపై ఆరోపణలు తగదు

ఉస్మానియా యూనివర్సిటీ: మాజీ మంత్రి హరీష్‌రావు పై మంత్రి కోమటిరెడ్డి నిరాధారమైన ఆరోపణలు తగవని ఓయూ విద్యార్థి జేఏసీ చైర్మన్, గిరిజన చైతన్యవేదిక అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.కరాటే రాజు సోమవారం పేర్కొన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాజీ మంత్రి హరీష్‌రావుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. యాదాద్రి, వేములవాడతో పాటు ఇతర దేవాలయాల్లో హరీష్ రావు బినామీ డెయిరీల నెయ్యిని వాడుతున్నారని మంత్రి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించడం దారుణమన్నారు.

రూ.66వేలు పలికిన గణపతి లడ్డూ



లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న గోవర్ధన్‌రెడ్డి, సుధాకర్‌లు

సనత్‌నగర్: హనుమాన్ దేవస్థానం ప్రాంగణంలోని శ్రీగణపతి ఆలయంలో ఉన్న విజయ గణపతి, వరసిద్ధి వినాయక స్వామి వారి లడ్డూ ప్రసాదం వేలపాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. శ్రీవిజయగణపతి లడ్డూను రూ.66,116లకు పెరుగు గోవర్ధన్‌రెడ్డి, శ్రీవర సిద్ధి వినాయక స్వామి వారి లడ్డూను రూ.76,116లకు సుధాకర్‌లు దక్కించుకున్నారు.

శోభాయాత్రకు వేళాయె..!

- సామూహిక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి..
- అన్ని శాఖల అధికారుల సమన్వయం..
- పటిష్టమైన పోలీసు బందోబస్తు..

నేడు గంగమ్మ ఒడికి గణనాథుడు



ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన క్రేన్లు

సనత్‌నగర్/బన్సీలాల్‌పేట్: 11 రోజుల పాటు ఘన పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరేందుకు సిద్ధమవుతున్నాడు. మేళతాళాలు, డప్పు వాయిద్యాలు మార్మోగుతుండగా యువత కేరింతల నడుమ పార్వతీసుతుడికి వీడ్కోలు చెప్పేందుకు సర్వదా సమాయత్తమయ్యారు. తల్లి గంగమ్మ చెంతకు పయనమై వెళ్ళేందుకు లంబోదరుడు సిద్ధమవ్వగా... ఉత్సవ కమిటీ నిర్వాహకులు వీడ్కోలు పలికేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. పలుచోట్ల స్వాగత వేదికలు ఏర్పాటుచేశారు.

పకడ్బందీ ఏర్పాట్లు...

- కీలకమైన నిమజ్జన ఘట్టం సాఫీగా జరిగేందుకు పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా సున్నిత, అతి సున్నిత ప్రాంతాలపై ప్రధాన దృష్టిసారించి అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు.
- రౌడీషీటర్లను ముందస్తుగా బైండోవర్లు చేశారు. అలాగే ఉత్సవ కమిటీల నిర్వాహకులతో పోలీసులు పలుమార్లు సమావేశమై శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ఉండేలా హెచ్చరికలు జారీ చేశారు.
- మంగళవారం జరిగే నిమజ్జనోత్సవం సందర్భంగా సనత్‌నగర్, బేగంపేట పోలీస్‌స్టేషన్ల పరిధిలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

అన్ని శాఖల అధికారులతో సమన్వయం..

నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా జరిపేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకుసాగుతున్నారు.

- వాటర్‌వర్క్స్ అధికారులు ఉచితంగా నీటి సరఫరా చేసేందుకు రెడీ అయ్యారు. అలాగే ఇప్పటికే జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు వినాయక శోభాయాత్ర జరిగే రూట్ మ్యాప్‌ల ఆధారంగా ఆయా రోడ్ల మరమ్మతులు పూర్తిచేశారు.
- యూబీడీ అధికారులు నిమజ్జనానికి తరలే వినాయక విగ్రహాలకు అడ్డురాకుండా ఉండేలా చెట్ల కొమ్మల తొలగింపు ప్రక్రియను పూర్తి చేశారు.
- ప్రధానమైన నిమజ్జన కొలనుల వద్ద వైద్య శిబిరాలను కూడా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో కొలువుదీరిన గణనాథులను కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువుతో పాటు బోరబండ సున్నం చెరువుల్లో నిమజ్జనం చేయనున్నారు.
- మరికొన్ని చోట్ల చిన్న చిన్న విగ్రహాల నిమజ్జనం చేసేందుకు వీలుగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో తాత్కాలికంగా బేబీపాండ్‌లను కూడా నిర్మించారు. ప్రధాన మండపాల్లో కొలువుదీరిన గణనాథులను జియోట్యాగింగ్ చేశారు. దీంతో ఊరేగింపులను కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షించే అవకాశం ఉంటుంది.
- ప్రధానమైన నిమజ్జన ఊరేగింపు జరిగే ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని నియమించారు. ఏవైనా సమాచారం, ఫిర్యాదుల కోసం 100, లేదా సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ 94906 17132, బేగంపేట ఇన్‌స్పెక్టర్ 87126 60280 ఫోన్‌నెంబర్లలో సంప్రదించవచ్చు.

సికింద్రాబాద్ నుంచి రెండు మార్గాల్లో...

- వందలాది విగ్రహాలు సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల నుంచి ట్యాంక్‌బండ్‌కు తరలనున్నాయి.
- గణేష్ శోభయాత్ర బయలుదేరే ముఖ్య కూడళ్లు, చౌరస్తాల్లో పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.
- ట్రాఫిక్ విభాగం అధికారులకు కూడా గణేష్ నిమజ్జనోత్సవ ర్యాలీలు వచ్చే ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. రెండు మార్గాల గుండా సికింద్రాబాద్ వినాయక విగ్రహాలు ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డుకు తరలిపానున్నాయి.
- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, క్లాక్‌టవర్, ప్యాట్నీ చౌరస్తా ప్యారడైజ్ అదే విధంగా బాటా నుంచి ప్యాట్నీ చౌరస్తా ఎంజీ రోడ్డు, రాణి గంజ్, కర్బలామైదాన్, బుద్ధభవన్ నుంచి ట్యాంక్ బండ్ హుస్సేన్‌సాగర్‌కు తరలిస్తారు. అదే విధంగా ముషీరాబాద్ చౌరస్తా, కవాడిగూడ, మ్యారీయేట్ హోటల్ చౌరస్తా నుంచి ట్యాంక్ బండ్‌కు తరలుతాయి.
- సికింద్రాబాద్ మోండా మార్కెట్ టకార బస్తీ, అశోక్‌నగర్, బండిమేట్, ఆదయ్యనగర్, ఓల్డ్‌బోయిగూడ, పాన్‌బజార్, మోండా మార్కెట్ తదితర ప్రాంతాల్లో భారీ విగ్రహాలు గురువారం నిమజ్జనోత్సవానికి ట్యాంక్‌బండ్‌కు తరలిస్తారు.
- గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకోడానికి వీలుగా తమ విభాగాల తరపున అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు విద్యుత్తు డీఈ శ్రీధర్, ట్రాఫిక్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ ఉపశంకర్, గాంధీనగర్ ఏసీపీ మొగులయ్య, ఇన్‌స్పెక్టర్ రాజులు చెప్పారు.

పరేడ్ మైదానం ముస్తాబు





రసూల్‌పురా: నేడు తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకుని పరేడ్ మైదనం ముస్తాబైంది. కేంద్ర మంత్రులు గౌరవ వందనం స్వీకరించడంతోపాటు ప్రసంగించే ప్రధాన వేదికతో పాటు వీఐపీ గ్యాలరీలు, ప్రజలు తిలకించేందుకు ఇరువైపులా గ్యాలరీలు, కళకారుల కోసం గ్యాలరీ ఏర్పాటు చేశారు. అదేవిధంగా నిజాం నవాబు, రజకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి అమరులైన వారి జీవిత విశేషాలతో ఫోటో ప్రదర్శన గ్యాలరీ, బైరాన్‌పల్లి, ఉడలమర్రి దురగాతాలకు నిదర్శనంగా అమరులతో కూడన చెట్టు, బావి ఏర్పాటు చేశారు. సోమవారం వివిధ దళాలు, కళాకారుల బృందాల కూడ రిహర్సల్ కొనసాగాయి.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డీసీ



చిలకలగూడ మైదానంలో నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీసీ సుభాష్‌రావు

చిలకలగూడ : చిలకలగూడ మున్సిపల్ మైదానంలో చేపట్టిన నిమజ్జన ఏర్పాట్లను జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుభాష్‌రావు సోమవారం పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ, నిమజ్జనానికి వినియోగించే క్రేన్, ఎంక్వయిరీ రూమ్, తాత్కాలిక నీటి కొలనులను పర్యవేక్షించి సంబంధిత అధికారులు, సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందించారు.

300 మందితో బందోబస్తు

చిలకలగూడ ఠాణా పరిధిలో సుమారు 300 మందితో నిమజ్జన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టామని చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్ తెలిపారు. వారాసిగూడ, నామాలగుండు, సీతాఫల్ మండి, చిలకలగూడ, మెట్టుగూడ, పద్మారావునగర్, శివ టీ పాయింట్ తదితర ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశామన్నారు.

నిమజ్జనంలో తగిన జాగ్రత్తలు పాటించండి

చిలకలగూడ : నిమజ్జన సమయంలో మండప నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని చిలకలగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు సూచించారు. జామై ఉస్మానియా, లలితనగర్, వారాసిగూడ, నామాలగుండు, సీతాఫల్‌మండి, చిలకలగూడ , చిలకలగూడ చౌరస్తా, పద్మారావునగర్, ముషీరాబాద్ టీ జంక్షన్ మీదుగా ట్యాంకుబండ్‌కు వెళ్లే మార్గంలో మెట్రోరైల్వేస్టేషన్ ఉందని, ఇక్కడ 18 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలను తరలించే అవకాశం లేదని వివరించారు. తార్నాక, లాలాపేట తదితర ప్రాంతాల నుంచి వచ్చే శోభయాత్రలో ఆలుగడ్డబావి ఆర్‌యుబీ వద్ద 14 అడుగుల కంటే ఎత్తు ఎక్కువ గల విగ్రహాలు వెళ్లలేవన్నారు. 5 నుంచి 11 అడుగుల ఎత్తుగల వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం చిలకలగూడ మున్సిపల్ మైదానంలో జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన రెండు తాత్కాలిక నీటి కొలనులను వినియోగించుకోవాలని కోరారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు



సికింద్రాబాద్ న్యూబోయిగూడలో గణేశ్ మండపంలో చిన్నారుల సందడి



సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో గణనాథుడికి సోమవారం పూజలు ఘనంగా నిర్వహించారు. మంగళవారంతో నవ రాత్రులు పూర్తి కానున్న సందర్భంగా పలు మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కొన్ని మండపాల్లో నిమజ్జన ఏర్పాట్లపై దృష్టి సారించారు. సోమవారం పలు మండపాల్లో నెలకొని ఉన్న గణనాథులను పలు పార్టీలకు చెందిన నాయకులు సందర్శించి పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు వినాయక లడ్డూను వేలం పాటలో దక్కించుకుంటున్నారు.





ఆదిత్యనగర్‌లో..



జెక్‌కాలనీ లక్ష్మీనివాస్‌లో..



అశోక్‌నగర్‌లోని గణేష్ మండపంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు



చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ గుంటి కృష్ణ, సభ్యులు



బేగంపేట మయూరిమార్గ్‌లో..



హనుమాన్ దేవస్థానంలో గణపతి పూర్ణాహుతి కార్యక్రమంలో



పూజలు నిర్వహిస్తున్న నాగులూరి నర్సింహ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ నాగు



గొల్లకొమురయ్య కాలనీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ..



మోడల్‌కాలనీలో ..



సుభాష్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమంలో వెల్లాల రామ్మోహన్..



లంబాడా బస్తీలో..



తార్నాకలో అన్నదాన కార్యక్రమం



వెంకటేశ్వర ఆలయం వద్ద..